అన్నదాతలకు అపార నష్టం

- అకాల వర్షాలతో రైతులు, కౌలుదారుల విలవిల
- చాలా చోట్ల పనలపై రబీ వరి పంట
- పంటను రక్షించుకునేందుకు రైతుల పాట్లు



కోటనందూరులో వర్షానికి నేలకొరిగిన వరి పైరు

తుని: ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అందివచ్చే సమయంలో వరుణుడు రైతులను కల వరానికి గురి చేశాడు. పంట చేతికందే సమయంలో వరుస వర్షాల రూపంలో అన్నదాతలపై ప్రకృతి కన్నెర్ర చేసింది. మెట్ట ప్రాంతంలోని తుని, ప్రత్తి పాడు, జగ్గంపేట నియోజకవర్గాల పరిధిలో రబీ వరినాట్లు ఆలస్యం కావడంతో పంట పక్వానికి రావడానికి ఎక్కువ సమయం పట్టింది. దీంతో ప్రస్తుతం వరి కోతలు, నూర్పిళ్లు కొనసాగు తున్నాయి. ఎక్కువ శాతం పంట పనులపై ఉంది. అనుకోని విధంగా వర్షాలు కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరు నెలల పాటు కష్ట పడి పండించిన పంట వర్షానికి తడిస్తే కొనే నాథుడు లేక నష్టాలు వస్తాయని రైతులు, కౌలుదా రులు వాపోతున్నారు.

ఇదీ పరిస్థితి

తుని వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఐదు మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో 2,039.5 హెక్టార్లల్లో వరి పంట సాగు చేశారు. ఇందులో కోతలు, నూర్పిళ్లు 1,724 హెక్టార్లలో పూర్తవగా, ఓపెన్ మార్కెట్‌లో 9,768.40 మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయించారు. ప్రస్తుతం తుని, తొండంగి, కోటనందూరు, మండలాల పరిధిలో 105 హెక్టార్లలో పంట పనలపై ఉంది. కళ్లాల్లో 375 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉంది. ప్రస్తుతం స్వల్ప పాటి వర్షాలు కురుస్తున్నా ఇబ్బంది ఉండదని, భారీ వర్షాలు వస్తే రైతులకు నష్టం తప్పదని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం రైతు లను నిలువునా ముంచింది. గత ప్రభుత్వం రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులను అందించింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతు లకు ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి మోసం చేసింది. రైతులను పట్టించుకోక పోగా ప్రస్తుతం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. మెట్టలో ఖరీఫ్‌లో 100 శాతం, రబీలో 25 శాతం విస్తీర్ణంలో వరి సాగుచేస్తారు. బోరుబావుల సదు పాయం ఉన్న గ్రామాల్లో వరి సాగు చేస్తారు. వ్యవ సాయ శాఖకు చెందిన అధికారులు సబ్ డివిజన్ పరిధిలోని మండలాలు, గ్రామాల్లో పర్యటించి రైతులకు పంట రక్షణ చర్యలపై సూచనలు అం దిస్తున్నారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొను గోలు చేస్తోందని తుని వ్యవసాయ సబ్ డివిజన్ అధికారి ఎస్.బులిబాబు తెలిపారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం



ప్రస్తుతం రబీ వరి కోతలు, పనులు, నూర్పిళ్లు కొనసాగుతు న్నాయి. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులకు నష్టం లేకుండా చర్యలు తీసుకున్నాం. సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మం డలాల్లో వ్యవసాయ అధికారులను అప్రమత్తం చేశాం. రైతులు వరి నూర్పిడి అనంతరం ధాన్యం వర్షానికి తడవకుండా పాలి థిన్ బరకాలను కప్పాలి. పనలపై ఉన్న వరిని త్వరగా కుప్పలు వేయాలి.

– సుంకర బులిబాబు, ఏడీఈ, తుని

బాధిత రైతులను ఆదుకోవాలి



నాలుగు ఎకరాల్లో వరి సాగు చేశాను. తాండవ, బోరు బావి నీటితో పంట బాగా పండింది. పంట పక్వానికి రావడంతో ఇటీవల కోత కోశాను. ఇందులో ఎకరం పం టను కుప్ప వేశాను. మరో మూడు ఎకరాలు పనులపై ఉంది. అల్పపీడనం ప్రభావంతో వర్షం కురవడంతో వరి పనలు తడిసిపోయాయి. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

–ఎల్లపు రామ సూరి సత్యనారాయణ, రైతు, బొద్దవరం

కుట్టుమెషీన్ల పంపిణీలో భారీ అవినీతి



సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

అన్నవరం: బీసీ మహిళలకు కుట్టు మెషీన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడిందని వైఎస్సార్ సీపీ నాయకులు ఆరోపిం చారు. మంగళవారం అన్నవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు వాసిరెడ్డి జమీలు, నరాల శ్రీనివాస్, సిగడం వేంకటేశ్వరరావు తదిత రులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా లక్ష మంది మహిళల శిక్షణ కోసం రూ.80 కోట్లు మాత్రమే ఖర్చు అవుతుండగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి రూ.257 కోట్లు విడుదల చేసిందని తెలి పారు. ప్రజాధనాన్ని స్వాహా చేసేందుకు కూటమి నాయకులు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపిం చారు. సమావేశంలో పార్టీ నాయకులు ఈగల అప్పారావు, గొల్లు దివాణం, సర్పం శ్రీను, సుంకర రాజబాబు, గొల్లు రమణ పాల్గొన్నారు.

అకాల వర్షాలు మెట్ట పంటలకు మేలు



కొలిమేరులో కోకోలో అంతర పంటగా అరటి సాగు

తుని రూరల్: ఇటీవల కురిసిన అకాల వర్షాలు మెట్ట పంటలకు మేలు చేస్తున్నాయి. సాగునీటి వస తుల్లేని మెట్ట ప్రాంతంలో వేసవి ఉష్ణోగ్రతలకు పం టలు ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వారంలో రెండు రోజులు వర్షాలు కురవడంతో ఆరుతడి పంటలకు ప్రాణం పోసినట్టయ్యింది. ఈదురు గాలులతో కొంతమేరకు మామిడికి నష్టం వాటిల్లింది. అకాల వర్షాలు ఉద్యాన పంటలకు మేలు చేశాయని ఆ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా కూరగాయలు, ఆకుకూర పంటలు, కోకో, కొబ్బరి, జీడిమామిడి, ఆయిల్‌పామ్, అరటి, తదితర పంటలకు నీటి ఎద్దడి తొలగిందన్నారు. కాయతో ఉన్న నువ్వు పంటకు, వేసవి దుక్కులకు ఈ వర్షాలు ప్రయోజనకరంగా ఉన్నాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. తుని సబ్ డివి జన్‌లో తొమ్మిది వేల ఎకరాల్లో జీడిమామిడి, ఐదు వేల ఎకరాల్లో మామిడి, మూడు వేల ఎకరాల్లో కొబ్బరి, 1,400 ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలు, 150 ఎకరాల్లో కూరగాయలు, 45 ఎకరాల్లో నువ్వు పంటలు సాగవుతున్నాయి.

సబ్ జైలులో న్యాయమూర్తి తనిఖీ



ప్రత్తిపాడు సబ్ జైలులో రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న న్యాయమూర్తి గోపీనాథ్

ప్రత్తిపాడు: స్థానిక సబ్ జైలును స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎల్.గోపీ నాథ్ మంగళవారం తనిఖీ చేశారు. సబ్ జైలులోని రిజిస్టర్లు, రికార్డులను క్షుణంగా పరిశీలించారు. సబ్ జైలులోని పరిసరాలను, వంటశాల, ఖైదీల గదులు పరిశీలించారు. ఖైదీలకు వడ్డించేందుకు తయారు చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ఖైదీల యోగక్షేమాలను విచారించారు. ఖైదీలకు నాణ్య మైన ఆహారం వడ్డించాలని సబ్ జైలు సిబ్బందికి సూచించారు. ఖైదీలు కోరితే ఉచిత న్యాయ సహాయం అందించేందుకు మండల న్యాయసే వాధికారి సంస్థ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ ఎస్‌కే బాబు, ప్యానల్ అడ్వకేట్లు బుగత శివ, అవస రాల దేవి, లోక్ అదాలత్ బాధ్యురాలు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ పవర్‌తో ఒప్పందాన్ని రద్దు చేయాలి

తుని: ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు యాక్సిస్ పవర్‌తో ప్రభుత్వం చేసు కున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని సీపీ ఎం మండల శాఖ డిమాండు చేసింది. మంగళ వారం తుని పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు సక్కెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ యూనిట్ విద్యు త్‌కు రూ.4.6 చెల్లించేందుకు రాష్ట్ర డిస్కంలు చేసు కున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. పాతికేళ్లపాటు రాష్ట్ర ప్రజలపై 15 వేల కోట్ల భారం వేసే ఈ ఒప్పందాన్ని విద్యుత్ రెగ్యులేటర్ కమిషన్ ఆమోదముద్ర వేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కన్నా కూటమి ప్రభుత్వం రెట్టింపు ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తోందని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో గౌతమ్, శశికళ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలు అంశాల్లో శిక్షణ

ఏలేశ్వరం: గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు వివిధ అంశా లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో లైబ్రేరియన్ కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యం లో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మామిడి రాము విద్యా ర్థులకు కథలు చదవడం, రాయడం, పద్యాలు చదివి భావాలు చెప్పడం, చిత్రలేఖనం, నృత్యం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ ఉపా ధ్యాయుడు శిడగం నాగేంద్ర విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిషుపై శిక్షణ ఇచ్చారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గండేపల్లి: పల్లెలు బాగుంటేనే దేశం అభివృద్ధి చెం దుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మండలంలోని జెడ్ రాగంపేటలో పరి ణయ ఫంక్షన్ హాలులో మంగళవారం గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి అధికారులతో నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో కలసి పనిచేస్తేనే అభివృద్ధి వేగవంతమవు తుందన్నారు. ముందుగా శాఖల పరంగా అధికా రులు పలు అంశాలను వివరించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీలు అత్తులూరి నాగబాబు, తోట రవి, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

సత్యదేవుని కల్యాణ ఆహ్వాన పత్రికల పంపిణీ



ప్రత్తిపాడులో సత్యదేవుని కల్యాణ ఆహ్వాన పత్రికలను పంపిణీ చేస్తున్న సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు

ఏలేశ్వరం: అన్నవరం వీరవెంకట సత్యనారాయణ స్వామి కల్యాణోత్సవాలను పురస్కరించుకుని యర్రవరంలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. సత్యదీక్ష భక్తుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే స్వామి వారి కల్యాణ మహోత్స వాలపై ప్రతి గ్రామంలో కరపత్రాలను భక్తులకు పంపిణీ చేస్తున్నామన్నారు. భక్తులు వేలాదిగా తర లివచ్చి స్వామివారి అనుగ్రహం పొందాలని వారు కోరారు.

సత్యదేవుని కల్యాణానికి రారండి

ప్రత్తిపాడు: అన్నవరం శ్రీసత్యదేవ సన్నిధిలో ఈనెల 7వ తేదీ నుంచి 13 వరకు నిర్వహించనున్న స్వామి వారి కల్యాణోత్సవాలకు తరలిరావాలని సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు కోరారు. మంగళ వారం ప్రత్తిపాడులో ఆయన ప్రచారం నిర్వహిం చారు. భక్తులకు స్వామి వారి కల్యాణ ఆహ్వాన పత్రి కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్వామి అమ్మవార్లను నూతన వధూవరులుగా అలంకరించే కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొ నాలని కోరారు. 8న గురువారం రాత్రి స్వామి వారి కల్యాణోత్సవం, 11న సాయంత్రం 4 గంటలకు కొండ దిగువన రథోత్సవం, 13న రాత్రి నిత్యక ల్యాణ మండపంలో నిర్వహించే శ్రీపుష్ప యాగ మహోత్సవంలో భక్తులు పాల్గొనాలని సత్యదీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు తదితరులు కోరారు.

విద్యుద్దీపాలంకరణలో శోభిల్లుతున్న రత్నగిరి



స్వామి,అమ్మవారి పేర్లను మంచి ముత్యాలతో అలంకరించిన కొబ్బరి బొండాలు



దేవస్థానంలో విద్యుద్దీప కాంతులు

అన్నవరం: రత్నగిరి వాసుడు వీరవేంకట సత్యనా రాయణ స్వామి దేవస్థానంలో మంగళవారం నుం చి ప్రారంభమైన స్వామివారి వార్షిక దివ్య కల్యాణ మహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, రాజగోపురాలు, స్వామివారి ఆలయం విద్యుద్దీపా లంకరణతో ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. ఓ భక్తుడు స్వామి, అమ్మవారి పేర్లను మంచి ముత్యాలతో అలంకరించిన కొబ్బరి బొండాలను స్వామివారి కల్యాణంలో ఉపయోగించేందుకు సమ ర్పించారు.

కూటమి ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం



జగ్గంపేట పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న బీసీ సంఘ నేతలు

జగ్గంపేట: కూటమి ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాపేటి శ్రీనివాసరావు, మహిళ నాయకులు కూనిశెట్టి నాగలక్ష్మి, గండి కోట అరుణ అన్నారు. జగ్గంపేట పార్టీ కార్యాల యంలో మంగళవారం నిర్వహించిన సమావేశం లో వారు మాట్లాడుతూ బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలకు కుట్టు శిక్షణ పేరుతో కూటమి ప్రభుత్వం భారీ స్కాంకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, సోషల్ మీడియా కన్వీనర్ కాపవరపు రమణ, నేతలు గుర్రం మహాలక్ష్మి, కాపవరపు ప్రసాద్, రామకుర్తి జగాలు, భూమాడ గణపతి, సప్ప రఘు, పోట్రు వీర్రాజు, వరుపుల సూరి బాబు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

శంఖవరం: ప్రకృతి వ్యవసాయం సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చని సర్పంచ్ ఈగల విజయదుర్గ అన్నారు. మంగళ వారం మండలంలోని జి.కొత్తపల్లిలో ప్రకృతి వ్యవ సాయంపై రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయదుర్గ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. పంటల రక్షణకు రసాయన ఎరువులు, మందుల వినియోగాన్ని విడనాడి జీవామృతం వాడాల న్నారు. ప్రతి రైతు పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవ సాయం చేపట్టి అధిక లాభాలు సాధించిన రైతు లను సన్మానించారు. ప్రకృతి వ్యవసాయం ఎండీ లక్ష్మి,మాజీ జెడ్పీటీసీ ఈగల అప్పారావు, మాజీ సర్పంచ్ ఈగల దేవుళ్లు పాల్గొన్నారు.

పనసపాడులో నేడు కుట్టు శిక్షణ ప్రారంభం

సామర్లకోట: పనసపాడు గ్రామ పంచాయతీ భవనం లో బుధవారం మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించను న్నట్టు ఎంపీడీఓ కె హిమామహేశ్వరి తెలిపారు. కుట్టు శిక్షణకు ఆసక్తి కలిగిన మహిళలు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని ఎంపీడీఓ మంగళవారం తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టు మిషన్ ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

క్లుప్తంగా

మురళీరాజుకు అభినందనలు



ముదునూరి మురళీకృష్ణంరాజును అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రత్తిపాడు రూరల్: వైఎస్సార్ సీపీ నరసా పురం పార్లమెంటు పరిశీలకుడిగా నూతనం గా నియమితులైన ముదునూరి మురళీకృ ష్ణంరాజును పార్టీ నేతలు మంగళవారం ధర్మ వరంలోని ఆయన నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలసి అభినందనలు తెలియ జేశారు. ధర్మవరం, గజ్జనపూడి గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు మురళీ రాజును కలసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ముదునూరి సీతరామరాజు, చేకూరి ప్రసాదరాజు, గొనగాల రామకృష్ణ, నానిపల్లి చంటి, జువ్వల సత్యనారాయణ, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి



భద్రవరంలో కిశోరి వికాసంపై మాట్లాడుతున్న సూపర్‌వైజర్ సూర్యకుమారి

ఏలేశ్వరం: కౌమార బాలికలు ఆరోగ్యంపై దృ ష్టి సారించి, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐసీ డీఎస్ సూపర్‌వైజర్ సూర్యకుమారి సూచిం చారు. మండల వ్యాప్తంగా ఏలేశ్వరం, లింగం పర్తి, భద్రవరం తదితర గ్రామాల్లో మంగళ వారం అంగన్‌వాడీ కేంద్రాల్లో కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధం పై అవగాహన కల్పించారు. చదువుపై ఏకా గ్రత చూపి ఉత్తమ ఫలితాలు సాధించాల న్నారు. లైంగింపు వేధింపులకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఏఎన్ఎంలు, అం గన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై వినతి



కోటనందూరులో తహసీల్దార్ సుభాష్‌కు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ ప్రతినిధులు

కోటనందూరు: సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ పద్మ విజ్ఞప్తి చేసారు. కార్మికులతో కలసి మంగళవారం తహసీల్దార్ సుభాష్, ఈఓపీఆర్డీ జయరాంకు పీహెచ్‌సీ వైద్యులతో పాటు పలువురు ఉద్యోగులకు వినతిపత్రాలు అందజేసారు. ఉద్యోగులంతా సమ్మెలో పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా షేక్ పద్మ మాట్లా డుతూ అన్ని వర్గాల కార్మికులు సమ్మెలో పాల్గొని కార్మికుల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు.

ప్రజలకు సత్వర సేవలు అందించాలి



మున్సిపల్ కార్యాలయంలో వార్డు సచివాలయ కార్యదర్శులతో సమీక్షిస్తున్న భువనసుందరి

తుని: ప్రజలకు సత్వర సేవలు అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ నార్ల భువన సుందరి అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో 14 వార్డు సచివా లయాలకు చెందిన అడ్మిన్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ పథకాలు, ఇతర సేవలను చేరువ చేయాల న్నారు. విధి నిర్వహణలో అలసత్వం వద్దని సూచించారు. కమిషనర్ వెంకట్రావు, వైస్ చైర్మన్ ఆచంట సురేష్, వార్డు సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

60 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు

రౌతులపూడి: నాటు సారా అక్రమ రవాణాపై వచ్చిన సమాచారం మేరకు పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు ఆదేశాలతో ఎస్సై వెంకటే శ్వరరావు తన సిబ్బందితో కలసి మంగళ వారం వాహన తనిఖీలు చేపట్టారు. రౌతుల పూడి శివారు మరిడమ్మ తల్లి గుడి వద్ద వాహన తనిఖీలు చేపట్టగా ఎస్.పైడిపాల గ్రామానికి చెందిన చింతా శ్రీను 60 లీటర్లు నాటు సారాను రవాణా చేస్తుండగా పట్టు బడ్డాడు. పట్టుబడ్డ నిందితుడు శ్రీనును అరె స్టుచేసి కేసు నమోదు చేసి తుని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు తరలించినట్టు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టే బుల్ రాంబాబు, కానిస్టేబుళ్లు నూకరాజు, రాఘవ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



దాడిశెట్టి రాజాను సత్కరిస్తున్న చంద్రకళాదీప్తి

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): వైఎస్సార్ సీపీ మరింత బలోపేతమయ్యేలా పార్టీ నాయకులు కృషి చేయాలని మాజీ మంత్రి, పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా అన్నారు. తునిలోని మాజీ మంత్రి నివాసంలో మంగళవారం పార్టీ మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, యువజన విభాగం కాకినాడ అధ్యక్షుడు రాగిరెడ్డి అరుణ్‌కుమార్(బన్ని) ఆయ నను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనం తరం రాజాను సత్కరించారు. పార్టీ తమను గుర్తిం చి ఇచ్చిన పదవులకు వన్నె తెస్తామన్నారు.

సత్యదేవుని దర్శించిన జైళ్ల శాఖ డీజీపీ



వేదాశీస్సులు అందుకుంటున్న జైళ్ల శాఖ డీజీపీ అంజనీకుమార్, డీఐజీ రవి కిరణ్, ఎస్పీ బిందుమాధవ్

అన్నవరం: రాష్ట్ర జైళ్ల శాఖ డీజీపీ అంజనీకుమార్ మంగళవారం సాయంత్రం రత్నగిరిపై సత్యదేవుని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయం వద్ద ఆయనకు పండితులు ఘనంగా స్వాగతం పలి కారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండి తులు వేదాశీస్సులు అందజేయగా స్వామివారి ప్రసాదాలను ఈఓ సుబ్బారావు అందజేశారు. జైళ్ల శాఖ డీఐజీ రవి కిరణ్, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి కల్యాణమహోత్సవ ఏర్పాట్లును ఎస్పీ పరిశీలించారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

ఏలేశ్వరం: నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి సూచించారు. మండలం లోని పెద్దనాపల్లిలో మండల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ఎంపీపీ పరిశీలించారు. కార్యక్రమంలో సుంకర సత్తిబాబు, బుద్దా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తిరగటికి ఘన సన్మానం

కిర్లంపూడి: అంబేద్కర్ ఆశయం శీర్షికతో సీస పద్యాలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్న తిరగటి విజయరత్నం స్వర్ణ పతకం సాధించారు. రాజమం డ్రి మోడల్ కాలనీ ఎస్‌సీ ఉద్యోగుల భవనంలో మంగళవారం అంబేద్కరీయం కవులు, గాయకుల సమ్మేళనం నిర్వహించారు. అంబేద్కర్ సేవా కేం ద్రం చైర్మన్ గుబ్బల రాంబాబు, ఆస్క ఆశ్రమం వ్యవస్థాపకుడు ఆధ్వర్యంలో ప్రముఖ కవులు గూటం స్వామి, పినిపే సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అం బేద్కర్ ఆశయంపై సీస పద్యాలు ఆలపించారు. తామరాడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్, కృష్ణతో పాటు బాలెం నూకరాజు, సిబ్బంది అభినం దించారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

ప్రత్తిపాడు రూరల్: కౌమార బాలికల ఆరోగ్యం, ఆహారంపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని ధర్మ వరం అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ జి.చక్రవేణి అన్నారు. మండలంలోని ధర్మవరంలో కిశోర బాలి కల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చక్రవేణి మాట్లాడుతూ కౌమార బాలికల ఆరోగ్యం కోసం పౌష్టికాహారం తీసుకోవాలని, శుభ్రత పాటిం చాలని వివరించారు. బాల్యవివాహాలు వల్ల కలిగే అనర్థాలను మహిళలకు వివరించారు.

ప్రశాంతంగా ఈసెట్ పరీక్షలు

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో మంగళవారం నిర్వహించిన ఏపీ ఈసెట్-2025 ఆన్‌లైన్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు ప్రో వైస్ ఛాన్సలర్ ఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయం త్రం 5 గంటల వరకు జరిగిన ఈ పరీక్షలు ప్రశాం తంగా ముగిసినట్టు ఆయన పేర్కొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మె నోటీసు

ప్రత్తిపాడు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికు లకు నష్టం కలిగిస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వ ర్యంలో మండలంలో పనిచేస్తున్న గ్రామ పం చాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నామని మంగళవారం ప్రత్తిపాడు ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబుకు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మికుల సం ఘ అధ్యక్షుడు పోసపల్లి రమణ, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఫార్మసీ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య యూనివర్సి టీలో ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీదేవికి డాక్ట రేట్ లభించినట్టు యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ ఎస్ సతీష్ రెడ్డి తెలిపారు. ఫార్మసీ అంశంలో శ్రీదేవి సమర్పించిన పరిశోధనకు ఈ డాక్టరేట్ వచ్చిందన్నారు. తమిళనాడు చిదంబరంలోని అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసి నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనివ ర్సిటీ ఛాన్సలర్ ఎన్ శేషారెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ ఎం శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ కె రవిశం కర్, డి సతీష్ కుమార్, తదితరులు ఆమెకు అభి నందనలు తెలిపారు.